# విజయవాడ వింతలు

ఏ క్విజ్ ప్రోగ్రాములోనైనా ఈ క్రింది ప్రశ్నలు వేస్తే తడుముకోకుండా ఏ సమాధానం వస్తుందో ఆలోచించండి!

ప్రజారోగ్యశాఖ వున్నదన్న సూచనైనా పైకి కనుపించని తెలుగు పట్టణమేదో చెప్పు కోండి?

రోడ్లమీద నడుస్తుంటే సినిమా పాటల గోలతప్ప కార్ల, లారీల హారనయినా వినిపించని పట్టణమేదో చెప్పుకోండి చూద్దాము?

మూడు వంతులు మురుగు, ఒక వంతు నేల గల పట్టణమేదో మీకు తెలుసా?

పందులకు రోడ్డే నిత్య నివాసంగా వుండే తెలుగు పట్టణమేదో తెలుసా?

పూర్వకాలమునాడు వైద్యవిద్యలో చరక మహర్షి పాండిత్యాన్ని పరీక్షించడానికి ఆయనగురువుగారు "రెండు వైళ్ళలో గా వైద్యానికిపనికిరాని మొక్క ఏదైనావుంటే తీసుకురా" అన్నారట. చరకుడు రెండు వైళ్ళూతిరిగి తిరిగి రిక్తహస్తాలతో వచ్చి వైద్యానికి పనికిరాని మొక్కంటూ ఏదీలేదని గురువుకు బదులు చెప్పాడట.

మనవిజయవాడ మున్సిపాలిటీ ఔన్నత్యాన్ని పరిశీలించటానికి మీపట్టణంలో పంది లేనిసందు, మురుగులేని గొంది చూపించ గలరా అని ఎవరిని ప్రశ్నించినా టెలిస్కోపు, బైనాక్యులర్సు మొదలైన భూతద్దాలు పెట్టి వెతికినా ఒక బజారుకూడా వారికి కనబడదేమోనని నావి అనుమానం.

విజయవాడకు వచ్చే క్రొత్తవారు పందులు చేసే చిలిపిపనులు చూసే (అవివారికే జరుగకుండావుంటేనే సుమండీ!) తప్పకుండా ఆశ్చర్యపడతారు. మా అన్నయ్య ఏదోపని మీద వెళూ ఒక చిన్న కొట్లో నన్ను కూర్చోబెట్టి వెళ్ళాడు. ఆయనమీద వుండే గౌరవం కొద్ది కొట్టువాళ్లు బజారులో కుర్చీ వేసి కూర్చోమని మర్యాదచేశారు. ఇంతలో ఎక్కడినుంచి వచ్చిందో ఒక ఆదివరాహం భక్తితో నాచుట్టూ ప్రదక్షిణం చేసున్నది.

ఏవరం అవుతుందోరా బాబూ అనుకుని నాగుండెలు చెట్టెక్కాయి. ప్రియురాలి ఎడబాటు భరించలేక కాబోలు దాని ప్రియుడు ఘూకరిస్తూ అఘ మేఘాలమీద వచ్చి కాలంవృధా పుచ్చకుండా దానితో సరసపలాపాలు ప్రారంభించాడు. ఎలాగురా బాబు ఈభక్తుల బారినుండి తప్పించుకోవటం అని ఆలోచిస్తుండగానే, గజేంద్రుణ్ని రక్షించటానికి వచ్చిన మహావిష్ణువులా మా అన్నాయి రానేవచ్చాడు. వాడు నా గాథ రా చూచి "అలా కంగారు పడతావేరా బాబూ, మనవూళ్ళో లేగదూడలు మనతో ఎలా ఆడుకుంటాయో ఇక్కడ పందులు ప్రజలతో అలా ఆడుకుంటాయి" అన్నాడు.

బాబూ గాంధీనగరంలో మన స్నేహితులున్నారు చూసి వద్దాంరారా అన్నాడు మా అన్నాయి. ఏమీ జరగకుండా వస్తే ఆకు పూజ చేస్తానని భగవంతుణ్ణి ప్రార్థించి మరీ బయలుదేరాను. ఇద్దరం ఒక సందులో ప్రవేశించాము. ఆ సందులో అక్కడక్కడ గోష్పాదమంత చోటు తప్ప, మిగతా ప్రదేశం అంతా ఆవరించుకొని వున్నది మురుగు. ఆ సౌరభాన్ని భరించలేక ముక్కు దగ్గరకు జేబు రుమాలా చేర్చాను. ఆ సందులోని గృహస్థులు "ఎవడో క్రొత్త జంతువు వచ్చినట్లు"




వన్నెల విసనకర్ర!

—చిత్రకారుడు : వి. పూర్ణానందశర్మ.]

కొడుకు : (బస్ కండక్టరుగా పనిచేస్తున్న తండ్రితో) 'నాన్నా 'రైట్' (Right)కు వ్యతిరేక పదమేమిటి?

తండ్రి : (తడుముకోకుండ) హోల్డాన్.

క. భారతీదేవి. (భిలాయి)

వాకంక చూడసాగారు. ఇంతలో ఒక గంగా భాగీరథీసమానురాలు తన మనుమడితో ఇలా చెప్తున్నది. "మనకు 360 రోజులూ లేని వాసన ఈ కుర్రాడికి వేస్తున్నదిరా! ఏంనాగరీకంరా!"

ఆవిడ ఇలా అనటంలో తప్పులేదు; ఎందుకనంటే నేను ముక్కు మూసుకోవటం వారిని వెక్కిరించటానికేనని ఆవిడ అనుకొని వుండవచ్చు! ఎలాగో మా మిత్రుల గది చేరాము. అక్కడున్నంతసేపూ ఎలారా భగవంతుడా మళ్ళీపోయేది అన్న ఆలోచనే నాకు.

వచ్చేటప్పుడు పంచేంద్రియాలూ బంధించి నడవడం మొదలుపెటా. (ముక్కు మూసుకుంటే అ బజారువాళ్ళు ఏంత రేమో అని భయంకల్గి) ఆ కంగారులో జనిమీదైతే అడుగు వేయరాదో దానిమీదే వేశా. కాలికి బూటేగనుక లేకపోతే, అంతవరకూ కోయించవలసి వచ్చేదేమోననిపించింది. మున్సిపాలిటీవాళ్ళని మనసులో తిట్టుకున్నా. నాకు తెలియకుండా ఆ తిట్టు నోటివెంట వచ్చేశాయి.

"నీలాగా వాళ్ళని చాలామంది తిట్టారు కాని ఆ తిట్లన్నీ వాళ్ళకు దీవెనలు నాయనా!" అన్నాడు ఓ గృహస్థు. అలాగా అని కళ్ళు తేలవేసి నోరుమూసుకుని తలవంచుకొని నడచిపోయాను.

నాలుగు మెతుకులుతిని రూము చేరుకుందామని వస్తుంటే, ఎక్కడిదో ఒక శునకరాజము మామీద మెరుపుదాడి ప్రారంభించింది. మేముకూడా ఎదురుదాడి ప్రారంభించేసరికి ఇద్దరు దంపతులువచ్చి "అది మా కుక్క. అలా అనవసరంగా కొట్టాలేమిటి?" అని మమ్మల్ని మందలించారు.

"మీకుక్క అయితే ఇంట్లోకట్టేసుకోవాలి కాని రోడ్డుమీద వదుల్తారా?" అన్నాను.

"ఇది నీవు సంపాదించినరోడ్డా!" అంది ఆ ఇలాలు కలకతాకాళి పోజుపెటి!

"అది మీకుక్కా, రోడ్డు మునిసిపాలిటీది; శరీరాలు మావి కొబట్టి వాటిని రక్షించుకోవాలన్నదే మా తాపత్రయం" అని చల్లగా సమాధానం చెప్పి రూముకుచేరాము!

అరగంట అయిందో లేదో "అమెరికన్ గన్‌షాట్" సినిమాలో రెడ్ ఇండియన అరుపులు వినవచ్చాయి. ఏమిటిదని కిందికివెళ్ళి విచారిస్తే, ఒకకుక్క పక్కనున్న గుడిసెలో దూరి మాంసం కూర భక్షించిందట!

ఆ అభాగ్యుడు ఆకోపం భరించలేక పలుగు పెటి దాన్ని పొడిచాడట. ఇది ఇందాకటి కుక్కయితే బాగుండుకదా అనిపించింది! ఆ కుక్క యజమాని ఆ కుక్కను పొడిచినట్లు నిన్ను పొడుస్తామని వాణి బెదిరిస్తున్నాడు. "ఆ కుక్కకు లైసెన్సులేదు; అది నీ కుక్క అనేఏమిటి?" అంటున్నాడు రెండోవ్యక్తి. ఈ రాత్రికి నిద్రబోయే అదృష్టం లేదనుకున్నాను. రూముకు చేరాము.

"భాయీ: విజయవాడకు ఒక్క సుగుణం వుంది" అన్నాను.

"ఏమిటి?" అన్నాడు అన్నాయి దోమల సంగీతం వినే అదృష్టం లేదన్నాను. వాడు పొట్ట చేతొపట్టుకుని నవ్వుతున్నాడు.

"ఏమిటిరా అలా కడుపు వచ్చినట్లు నవ్వుతావు?" అన్నాను.

"నీవింత పిచ్చివాడివేమిటి బాబూ, మనిద్దరికో సంమూడో అంతస్తుకు శ్రమపడి వచ్చే అంత తెలివి తక్కువవని అనుకున్నావా విజయవాడ దోమలు? కిందికి వెళ్ళు రండోళ్ళు మోగిస్తాయి!" అన్నాడు.

విజయవాడ దోమలబుద్ధి సూక్ష్మతకు చాలా ఆశ్చర్య పడాను!

రాత్రి 11 గంటలైనా, ఒక పక్క నిద్రపట్టిపట్టకుండ నేను బాధపడుతుంటే, మరోకపక్కనుంచి "నిన్ను ఏతలికన్నదిరా రమణయ్య మామా!" అంటు గోలగాపాట! ఇంకో వైపునుండి "వివాహభోజనంబు వింతైన వంటకంబు" అని పోటీగా ఫుల్ వాల్యుములో పాట! ఇవ్వాళిటికి నిద్రను ఇనుపపెటెలో పెటినట్లేరా భగవంతుడా అని నాఖర్మను శపించి లేచికూచున్నా.

"ఇక్కడ పబ్లిక్ డిసర్బెన్సు న్యూసెన్సు లాంటి రూల్సేమి లేవా ఏమిటి?" అని అన్నాయిని అడిగా. పుస్తకానికి ఫైల్సులో అన్నీ వున్నాయిరా! ఛైర్‌మన్‌గారి ఇంటి ముందు జరిగితే నే దిక్కు వుండదు! నీ గోడు ఆలోచించే వారెవరు? అన్నాడు.

ఈ ఒక్కరోజుకే ఇన్ని అనుభవాలు పొందానే, ఇంకా 4 రోజులుంటే ఎలా అనుకుని బలవంతంగా కన్ను మూసుకున్నాను. కలకత్తా మెయిలు కేకతో మెలకువ వచ్చింది. శరీరం 103 డిగ్రీల జ్వరంలో మండుతున్నది. జ్వరం వచ్చినందుకు కొంచెం సంతోషమే కలిగింది. ఎందుకంటే నాలుగు రోజులు రూములోపడి వుండవచ్చని. అందువల్ల విజయవాడ వివరాలను ఇంతటితో ముగిస్తున్నాను. ★

—బొప్పన సీతారామారావు]


అన్నికాలములలోను ప్రతిదినము




సేవించండి.

దీనిని సోడాలోగాని, చలని పాలలోగాని కలిపి తీసుకొనవచ్చును.

మీ ఆరోగ్యమును, జీర్ణశక్తిని, బలమును పెంచు రుచికరమైన పానీయము.

తయారు చేయువారు:

ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్, లి॥

విజయవాడ.

"NVKR"